ప్రజాశక్తి

మంగళవారం 14 మే 2024 8 పేజీలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ఓటుకు పోటెత్తిన జనం..!

ఓటుకు జనం పోటెత్తారు.. ఉదయం 6 గంటల నుంచే పోలింగ్ బూత్‌ల వద్ద బారులు తీరారు..ఎండ మండుతున్నా ఎక్కడా జంకలేదు. రెండు, మూడు గంటలు క్యూ లైన్లో నిలబడి ఓటు హక్కు వినియోగించుకున్నారు. సోమవారం సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్‌కు సమయం ఇచ్చినా రాత్రి పది గంటల వరకు అనేక కేంద్రాల్లో ఓటర్లు ఉండడంతో ఓటు హక్కు కల్పించారు. అనధికార లెక్కల ప్రచారం 75 శాతం పైగా పోలింగ్ జరిగినట్లు సమాచారం. మంగళవారం ఉదయంకు పోలింగ్ శాతం వచ్చే అవకాశాలున్నాయి. అల్లూరులో కొద్దిసేపు ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. పోలీసు బందోబస్తు పెద్దగా కనిపించ లేదు. అనేక పోలింగ్ కేంద్రాల్లో షామీనాలు, మంచి నీరు సదుపాయం కల్పిం చలేదు. జనం ఎండ లోనే నిలబడి ఓటు వేశారు. కొన్ని చోట్ల స్పృహ తప్పి పడిపో యారు. అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశా రు. జిల్లా లోని 20.61 లక్షల ఓట్లలో 75 శాతంపైగా ఓటర్లు ఓటు వేశారు..

- జిల్లాలో 75 శాతం పోలింగ్..?
- రాత్రి 10 గంటల వరకు కొనసాగింపు
- మండుటెండల్లోనూ జన చైతన్యం
- చెదురుమదురు సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతం

నెల్లూరు నగరంలో చంటి బిడ్డలతో వచ్చి ఓటు వేస్తున్న తల్లి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

2024 సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లలో చైతన్యం కనిపించింది. నగర ఓటర్లు సైతం బారులు తీరి ఓటు వేశారు. ఉదయం 7నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ సమయం కాగ, ఓటర్లు నగరంతోపాటు అనేక కేంద్రాల్లో ఉదయం 6 గంటల నుంచే క్యూల్లో నిలబడ్డారు. డికె కళాశాలు, సంతపేట, కొండాయపాళెం, మాగుంట లేవుట్‌తోపాటు గ్రామాల్లోని అనేక కేంద్రాల్లో క్యూ కట్టారు. సాయంత్రం 6 గంటల వరకు అధికారులు కేంద్రాల్లోకి అనుమతించారు. నగరంలో పాటు, ఉదయగిరి, ఆత్మకూరు, కావలి తదితర ప్రాంతాల్లో రాత్రి 10 గంటల వరకు పోలింగ్ జరిగింది. పోలింగ్ శాతం పూర్తి స్థాయిలో అందుబాటులోకి రాలేదు. సుమారు 75 శాతం వరకు జరిగిందని తెలిసింది. మంగళవారం ఉదయం పూర్తి వివరాలు వచ్చే అవకాశం ఉంది. అల్లూరులోని కాలేజీలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర , వైసిపి నేత మన్నెమాల సుకుమార్‌రెడ్డి మధ్య వాగ్వాదం జరిగింది. గొడవ జరిగిన అనంతరం కావలి నుంచి కొందరు యువకులు కారు, స్కూటర్‌లో పట్టపుపాళెంకు వచ్చినట్లు తెలిసింది. దీంతో పట్టపుపాళెం గ్రామంలోకి యువత తిరగబడి దాడిచేసినట్లు తెలిసింది. ఉదయం నుంచి పోలింగ్ సరళిని ఎన్నికల అధికారి హరి నారాయణన్ పర్యవేక్షించారు. కలెక్టర్ హరి నారాయణన్ , ఆయన సతీమణి

2లో

మూలపేట ప్రాధమిక పాఠశాలలో బారులు తీరిన ఓటర్లు

వ.స	నియోజకవర్గం	మొత్తం ఓట్లు	5 గంటలకు శాతం
1	కందుకూరు	228979	74.68
2	కావలి	238553	67.12
3.	ఆత్మకూరు	215401	67.21
4.	కోవూరు	267345	73.59
5.	నెల్లూరు సిటి	239497	67.60
6.	నెల్లూరు రూరల్	280888	64.35
7	ఉదయగిరి	241677	72.69
8	సర్వేపల్లి	232011	72.90
మొత్తం		1944285	69.95

6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. 75 శాతం పైనే పోలింగ్ జరిగిందని అధికారులు చెబుతున్నారు.

వృద్ధుల ఓటు చైతన్యం

పోలింగ్ కేంద్రాల్లో ఎస్‌పి పరిశీలన

పోలింగ్ కేంద్రంలో పరిశీలిస్తున్న ఎస్‌పి కె ఆరిఫ్

ప్రజాశక్తి-నెల్లూరు :సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ప్రజలు భయం లేకుండా నిర్భయంగా స్వేచ్ఛగా ప్రశాంతమైన వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకొనేందుకు అవసరమైన భద్రత చర్యలు చేపట్టామని ఎస్‌పి కె.ఆరీఫ్ హఫీజ్ పేర్కొన్నారు. సోమవారం నగర పరిధిలోని డికెడబ్ల్యూ కళాశాల, విఆర్‌లా, పిజి కళాశాల, స్టోన్ హౌస్‌పేట ప్రాంతంలోని ఆర్‌ఎస్‌ఆర్ మున్సిపల్ హైస్కూల్, ముత్తుకూరు సర్కిల్ సమీపంలోని హైస్కూల్, కొండాయపాళెం హైస్కూల్ ప్రాంతాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను స్వయంగా వెళ్లి పోలింగ్ జరుగుతున్న తీరుతెన్నులను ఆయన పరిశీలించారు. అనంతరం ఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి జిల్లా వ్యాప్తంగా పోలింగ్ సరళిని పర్యవేక్షించారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాల వద్ద విధి నిర్వహణలో ఉన్న పోలింగ్ అధికారులకు, పోలీసు సిబ్బందికి పలు సలహాలు , సూచనలు చేశారు. పోలింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసేందుకు అధికారులు ప్రతి ఒక్కరిని సమన్వయం చేసుకోని ఓటర్లకు సహకరించాలన్నారు. అదే సమయంలో సమస్యాత్మక ప్రాంతాల్లో ఎటువంటి ఘర్షణలకు తావివ్వకుండా శాంతి భద్రతలను పరిరక్షించేందుకు డిఎస్‌పి స్థాయి అధికారులను, సిబ్బందిని ఏర్పాటు చేశామని, అవసరం అయితే వారి సేవలను సద్వినియోగం చేకోవాలని సూచించారు.

నగర నియోజకవర్గ పరిధిలో..

నగర నియోజకవర్గ పరిధిలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన సమయం నుంచి ముగిసే వరకు నగర డిఎస్‌పి శ్రీనివాసులరెడ్డి ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు అన్ని సక్రమంగా ఉన్నాయా.. ఎక్కడైనా అసౌకర్యం అనిపించి

2లో

ఘర్షణలు సృష్టించేందుకే వైసిపి యత్నాలు

7లో

పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల నిరీక్షణ

8లో

కందుకూరులో పోలింగ్ ప్రశాంతం

2లో

ఇండియా బ్లాక్ అభ్యర్థులకు ఆదరణ

పలు కేంద్రాలు సందర్శించిన కె. రాజు, మూలం రమేష్

సిపిఎం నగర నియోజకవర్గ అభ్యర్థి మూలం రమేష్

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

సార్వరత్రిక ఎన్నికల్లో ఇండియా బ్లాక్ తరపున పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థులు, సిపిఎం అభ్యర్థికి సోమవారం జరిగిన పోలింగ్‌లో మంచి ఆదరణ కనిపించిందని కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి కె రాజు, సిపిఎం నగర నియోజకవర్గ అభ్యర్థి మూలం రమేష్ తెలిపారు. సోమవారం ఉదయం కె రాజు కోవూరు నియోజ కవర్గంలోని లేగుంటపాడు,పాటూరు, వెంకటేశ్వరపురంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. అక్కడ ఓటర్లతో మాట్లాడారు. సిపిఎం అభ్యర్థి మూలం రమేష్ నగర నియోజకవర్గంలోని

2లో

ఇండియా బ్లాక్ నెల్లూరు కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి కె రాజు

ఓటుకు పోటెత్తిన జనం..!

మొదటి పేజీ తరువాయి

డికె మహిళా కళాశాలలో ఓటు వేశారు. క్యూ లైన్లో వెళ్లి తమ ఓటు వేశారు. టిడిపి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి , ప్రశాంతిరెడ్డి మాగుంట లేవుట్‌లోని ఎస్‌ఆర్‌కె స్కూల్‌లో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. క్యూ లైన్లో వెళ్లి ఓటు శారు. వైసిపి అభ్యర్థి విజసాయిరెడ్డి కొండాయపాళెంలోని ప్రాథమిక పాఠశాలలో ఓటు వేశారు. తమ అనుచరులతో బారీ కాన్వాయ్‌గా వెళ్లి ఓటు వేశారు. వీరితోపాటు ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. నెల్లూరు నగర సిపిఎం, టిడిపి, వైసిపి అభ్యర్థులు మూలం రమేష్, పి.నారాయణ, ఖలీల్ అహ్మద్ తన కుటుంబంతో వెళ్లి ఓటు వేశారు. నెల్లూరు టిడిపి, వైసిపి అభ్యర్థులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, అదాల ప్రభాకర్‌రెడ్డి, నగరంలో ఓటు వేశారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఓటు హక్కు వినియోగించు కున్నారు. ఎంఎల్‌ఎ అభ్యర్థులు తమ నియోజకవర్గాల్లో ఓటును వేశారు.

ఓటర్లకు వసతులు అంతంత మాత్రమే..!

ఓటు హక్కు వినియోగించుకోడానికి వ్యయ ప్రయాసలకు ఓర్చి వచ్చిన ఓటర్లకు అధికారులు ఆయా కేంద్రాల్లో మంచి నీరు, షామీనాలు అక్కడక్కడా ఏర్పాట్లు చేయలేదు. కోవూరు ప్రాంతాల్లో కావలి, అల్లూరు, ఉదయగిరి,ఆత్మకూరు ప్రాంతాల్లో చిన్న చిన్న షామీనాలు ఏర్పాటు చేయడం, ఓటర్లు భారీగా రావడంతో ఎండలో ఉండాల్సి వచ్చింది. ఎన్ని ఇబ్బందులు పడ్డా, ఓటర్లు ఒపిగ్గా ఓటు హక్కు వినియోగించుకున్నారు. కావలి విశ్వోదయం ఇంజినీరింగ్ కాలేజీలో షామీనాలు లేకపోవడంతో ఓ మహిళ కళు తిరిగిపడిపోయింది. అమెను ఇంటికి తరలించారు అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఆశావర్కర్లు వైద్యసేవలందించారు.

నగర ఓటర్ల చైతన్యం

నెల్లూరు నగరం, రూరల్ నియోజకవర్గాల్లో ప్రతి సారి 50-55 శాతం మాత్రమే పోలింగ్ జరిగేది. ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో నగర ఓటర్లు ఓపిగ్గా ఓటు వేశారు. సా యంత్రం 5 గంటల వరకు నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలో 67.60 శాతం నమోదైయింది. ఇది 75 శాతం వరకు పెరిగే అవకాశాలున్నాయి. నెల్లూరు రూరల్‌లో 64.35 శాతం నమోదైంది. ఇది 73 శాతం వరకు ఉంటుందని అధికారులు చెబుతున్నారు. జిల్లా వ్యాపితంగా సాయంత్రం 5 గంటల వరకు 69.95 శాతం దాదాపు 70 శాతం నమోదైంది.ఇది 75-80 మధ్య ఉండే అవకాశాలు కనిపిస్తుంది. మంగళవారం పూర్తి వివరాలు అందనున్నాయి. ఐదు గంటల వరకు నియోజకవర్గాల వారీగా పరిశీలిస్తే కందుకూరు 74.68, కావలి, 67.12, ఆత్మకూరు 67.21, కోవూరు 73.59, నెల్లూరు సిటి 67.60, నెల్లూరు రూరల్ 64.35, ఉదయగిరి 72.69, సర్వేపల్లి 72.90 శాతం నమోదైయింది. రాత్రి పది గంటల వరకు పోలింగ్ సాగింది. పోలింగ్ శాతం మరంత పెరిగే అవకాశముంది.

కందుకూరులో పోలింగ్ ప్రశాంతం

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరులో ఓటు హక్కు వియోగించుకున్న కాంగ్రెస్ అభ్యర్థి గౌస్ మొహీదీన్

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు శాసనసభ నియోజకవర్గంలో సోమవారం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. ఓటర్లు ఉదయం నుంచే ఓటు హక్కు వినియోగించుకోవడానికి బారులు తీరడం కనిపించింది. ముఖ్యంగా యువకులు పెద్ద సంఖ్యలో ఓట్లు వేయడానికి ఆసక్తి చూపటం విశేషం. కొన్ని పోలింగ్ కేంద్రాల్లో 80 నుంచి 90 శాతం ఓట్లు నమోద య్యాయి. ఓట్లు వేయడానికి బారులు తేరడం వల్ల వలేటివారి పాలెం మండలం పోలినేనిపాలెం, బడే వారి పాలెం, ఉలవపాడు మండలంలోని కొన్ని గ్రామాల్లో మండల కేంద్రమైన గుడ్లూరు తోపాటు చిన లాటిరిపి గ్రామాల్లో రాత్రి 8 గంటల వరకు ఓట్లు వేయడానికి క్యూలైన్‌లో నిలబడి ఉన్నారు.టిడిపి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు వాళ్ల స్వగ్రామ మైన వలేటివారిపాలెం మండలం బడేవారి పాలెంలో ఓటు హక్కు వినియోగిం చుకున్నారు. వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ కు కందుకూరు నియోజకవర్గంలో ఓటు లేదు. పోలీస్ బందోబస్తు కందుకూరు పట్టణంలో చాలా తక్కువగా కనిపించింది. అయినా ప్రజలు ఓటు వేసు కోవడానికి ప్రయత్నం చేసేరే తప్ప ఎక్కడ గొడవలకు దిగలేదు. 271 పోలింగ్ కేంద్రాలలో ప్రజలు ఓటు వేయడానికి చక్కటి ఏర్పాట్లు చేశారు. కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు బారులు తీరడం వల్ల రాత్రి 8 గంటల వరకు కూడా ఎన్ని ఓట్లు నమోదు అయ్యాయి అనే సమాచారం పూర్తిగా రాలేదు. ఆరు గంటల సమయానికి సుమారు 75శాతం పోలింగ్ నమోదైనట్లు తెలిసింది.

ఉలవపాడు : మండల పరిధిలో సోమవారం జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఒకటి రెండు చోట్ల చిన్న గొడవలు, ఈవిఎంలు మురాయించడం జరిగింది. ఎన్నికల్లో వద్ధులు, వికలాంగులు మహిళలు సైతం ఎండలలో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : మండలంలో సోమవారం జరిగిన ఎన్నికలు ప్రశాం తంగా ముగిశాయి మండలంలోని 21 గ్రామ పంచాయతీల్లో 46 బూతుల్లో ఎక్కడా ఎలాంటి సంఘటనలు జరగలేదు. పోలినేని చెరువులోని పంచాయతీలోని పెద్దమ్మ పాలెంలో మధ్యాహ్నం 20 నిమిషాల పాటు ఈవిఎంలు మొరాయించి పోలింగ్ నిలిచిపోయింది చుండిలో ఓట్లు వేసే విషయంలో ఇరు గ్రూపుల మధ్య స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఒకరినొకరు నెట్టుకున్నారు. కొండ సముద్రంలో క్యూలో మహిళా సుమసిల్లి కింద పడిపోయింది అదే గ్రామంలో ఓటర్లు క్యూలో ఒత్తిడికి లోనయ్యారు. పోలినేనిపాలెంలో ఈవిఎంలు మొరాయించి సుమారు మూడు గంటల పాటు పోలింగ్ నిలిచిపోయింది. అదే గ్రామంలో వైసిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ తనయుడు పోలింగ్ బూత్‌లోకి వచ్చి పోలింగ్ శాతం వివరాలను అధికారులు అడిగి తెలుసుకుంటుండగా టిడిపి ఏజెంట్లు అభ్యంతరం వ్యక్తం చేసి బయటికి పంపడంతో ఇరు పార్టీల మధ్య స్వల్ప ఉధప్తి ఏర్పడి ఒకరికొకరు నెట్టుకున్నారు. బడే వారిపాలెంలో టిడిపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ఓటు హక్కు వినియోగించుకున్నారు ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్సీ తుమాటి మాధవరావు ఓటు హక్కు వినియోగించుకున్నారు వలేటివారి పాలెం చుండి తదితరు గ్రామాల్లో జరుగుతున్న పోలింగ్ సరలనే వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్ర మధుసూదన్ యాదవ్ పరిశీలించారు ఉదయం ఈవీఎంలు మొరా యించి పోలింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది అంతకుమించి ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుంచే బారులు తీరి స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకున్నారు.

కందుకూరులో బారులు తీరిఉన్న ఓటర్లు

పోలింగ్ కేంద్రాలలో ఎస్‌పి పరిశీలన

మొదటి పేజీ తరువాయి

ఇబ్బందికరంగా ఏమైన అనిపించిందా అని ఓటర్లతో నేరుగా మాట్లాడి సమాచారాన్ని తెలుసుకున్నారు. అదే సమయంలో పోలింగ్ కేంద్రాల వద్ద విధి నిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బందితో మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద, 200 మీటర్లలోపు ఎన్నికల కమిషన్ నుంచి అనుమతులు లేని వారు ఎవ్వరూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఓటు హక్కు వినియోగం కోసం వచ్చిన వారు మాత్రమే ఉండే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచనలు చేశారు.పోలింగ్ కేంద్రానికి తన ఓటుహక్కు వినియోగించుకోవడానికి వచ్చిన ఓటర్లతో మాట్లాడి, ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దష్టికి తీసుకురావాలని పోలీసు సిబ్బందికి సూచనలు చేశారు. గ్రామ ప్రజలందరూ ఎన్నికలలో ప్రశాంత వాతా వరణంలో జరిగే విదంగా ప్రజలు పోలీసు వారికి సహకరిం చాలని సూచనలు చేశారు.ఎవరైనా ఎన్నికల్లో అలజడులు సష్టించిన, ప్రోత్సహించిన, పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎక్కడైనా ఎటువంటి చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలు జరుగుతున్న యెడల ప్రజలు డయల్ 100 లేదా దగ్గరలోని సంబంధిత పోలీసు స్టేషన్ నందు ఫిర్యాదు చేయవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

ఇండియా బ్లాక్ అభ్యర్థులకు ఆదరణ

మొదటి పేజీ తరువాయి

పరిశీలించారు. ఓటర్లు నుంచి మంచి ఆదరణ లభించిందని ఆయన తెలిపారు. డబ్బుకు ప్రాధాన్యత లేకుండా మంచి అభ్యర్థులను ఎన్నుకోవాలని వారు ఈ సందర్భంగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. తాను కలెక్టర్‌గా ఉన్న సమయంలో జిల్లాలో చేపట్టిన కార్యక్ర మాలను ప్రజలకు గుర్తు చేశారు. తాను, సిపిఎం అభ్యర్థి మూలం రమేష్‌లను గెలిపిస్తే నగరం అభివృద్ధి చెందు తుందన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని, జిల్లా అభివృద్ధి కార్యక్రమాల్లో తమ పాత్ర ఉంటుందని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కె . రాజు వెంట డిసిసి అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి, పార్టీ నేతలు ఉన్నారు.

'గురుకులం'లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి -ఉలవపాడు

మండలంలోని కరేడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో 2024 -25 విద్యా సంవత్సరం ప్రవేశానికి దరఖాస్తులు చేసు కోవాల్సిందిగా పాఠశాల ప్రిన్సిపాల్ నూనె వెంకట సుబ్బయ్య తెలిపారు. మూడో తరగతిలో 40 సీట్లు నాలుగో తరగతిలో 35 సీట్లు ఐదో వతరగతిలో 26 సీట్లు ఆరో తరగతిలో 21 సీట్లు, ఏడో తరగతిలో ఏడు సీట్లు, 8వ తరగతిలో 10 సీట్లు, తొమ్మిదో తరగతిలో 21 సీట్లు, ఖాళీగా ఉన్నాయన్నారు. సీట్లు లాటరీ పద్ధతిలో భర్తీ చేస్తారని ఆయన తెలిపారు. 25వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా పేర్కొన్నారు.వివరాల కోసం 8639 25 68 06, 9490269879 నెంబర్లకు సంప్రదించాలని కరారు.

పనిచేయని ఈవిఎంలు..!

ఈవిఎంలు పనిచేయక వేచి ఉన్న ఓటర్లు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు (ఈవిఎం) పని చేయక పోవడంతో పోలింగ్ ప్రక్రియ అర్ధరాత్రి వరకు కొనసాగింది. ఫలితంగా ఓటర్లు ఎదుర్కొన్న ఇబ్బందులు వర్ణనాతీతంగా మారాయి. ఈ విషయంలో అధికారులు అనుసరించిన నిర్లక్ష్య వైఖరి పట్ల ఓటర్లు అసహనం, ఆగ్రహం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే... తోటపల్లి గూడూరు మండలం తోటపల్లి పంచాయతీలైన్ ప్రాథమిక పాఠశాలలో అధికారులు పోలింగ్ బూత్ ఏర్పాటు చేశారు. ఈవిఎంలు సక్రమంగా పని చేయక పోవడం, వాటిపై అవగాహన లేకపోవడం వెరసి ఉదయం 7 గంటలకు ప్రారంభం కావాల్సిన పోలింగ్ ప్రక్రియ రెండు గంటలు ఆలస్యం అయింది. అంత 'కాకుండా నిమిషానికి ఒకసారి ఈవిఎంలు మోరా యిస్తుండడంతో సాయంత్రం 6 గంటలకు ముగియాల్సిన పోలింగ్ ప్రక్రియ అర్ధరాత్రి వరకు కొనసాగింది. మొత్తం 12 వందల ఓట్లలో రాత్రి 8గంటల వరకు 50 శాతం పోలింగ్ కూడా పూర్తి కాకపోవడం గమనార్హం. క్యూలో నిలబడలేక ఓటర్లు ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, బాలింతలు, గర్భిణులు ఎదుర్కొన్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కాదు. దాంతో ప్రజలు ఎన్నికల అధికారులపై అగ్రహా వేశాలు వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో అధికారులు ఓటర్లకు స్లిప్పులు పంపిణీ చేశారు. దాంతో ఓటర్లు కాస్త శాంతించారు. ఏదేమైనా ఎన్నికల అధికారుల అవగాహనా రాహిత్యం, నిర్లక్ష్యం వెరసి సాయంత్రం 6 గంటలకు ముగియాల్సిన పోలింగ్ ప్రక్రియ అందరూ నిద్రించే వేళకు కూడా పూర్తి కాకపోవడం విడ్డూరం.

ప్రజాశక్తి-కావలి

కావలి నియోజకవర్గంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 80 శాతంకు పైగా పోలింగ్ నమోద య్యింది. పోలింగ్ శాతం పెరుగుతున్న కొద్ది, అధికారపార్టీ నాయకులు ఆందోళనకు గురై, అల్లూరు, బిరంగుంట, ముసునూరు లలో వైసీపీ నాయకులు గొడవకు దిగి, ఓట్లు వేసేందుకు వచ్చిన ఓటర్లను భయపెట్టి, గొడవకు దిగారు. ఈ నేపథ్యంలో టీడీపీ, వైసీపీ నాయకులమధ్య తోపు లాటలు జరిగాయి. పలువ రికి గాయాలైన సంఘటనలు జరిగాయి.

ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ 9 గంటల వరకు కేవలం 6.67. శాతం మాత్రమే పోలయ్యాయి. 11 గంటలకు 16.7 శాతంమాత్రమే పోలు అయింది. దీంతో అధికారులకు, రాజకీయ పార్టీల నాయకులు కంగారు పడ్డారు. ఓటర్ల ఇళ్ల వద్దకు వెళ్లి కూడా ఓటసేందుకు రావాలని ప్రయత్నాలు జరిగాయి. మధ్యాహ్నం 1 గంటకు పోలింగ్ శాతం 34.75 సాతానికి చేరింది. 3గంటలకు అది 57.37 శాతానికి చేరింది. 5గంటలకు 67.12శాతం ఓట్లు పోలయ్యాయి. 6గంటలకు 73.5 శాతానిక 'చేరుకున్నా, క్యూ లైన్ లలో వందలకొలది ఓటర్లు ఉన్నారు వారిని కూడా ఓటు వేయించే ప్రయత్నం చేశారు. రాత్రి 9 గంటలకు పైగా పోలింగ్ జరుగుతూనే ఉంది.ముగిసే సరికి అది 80 శాతానికి పైగా చేరుకోవచ్చని పోలింగ్ అధికారులు చెబుతున్నారు.

కావలిలో బారులు తీరిన ఓటర్లు

నెల్లూరును క్లిన్ స్వీప్ చేస్తాం

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గం, దాని పరిధిలోని ఏడు అసెంబ్లీ సీట్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ఆ పార్టీ ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి అన్నారు. సోమవారం ఎన్నికల పోలింగ్ ముగిసిన అనంతరం పార్టీ నాయకులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఖలీల్ అహ్మద్, బీదా మస్తాన్ రావు తదితరులతో కలిసి మీడియాతో మాట్లాడారు..సోమవారం జరిగిన ఎన్నికల్లో అత్యధిక ఓటు శాతం నమోదయ్యిందన్నారు. అధిక శాతం ఓటింగ్ నమోదైతే ప్రభుత్వానికి వ్యతిరేకమని చెప్తున్నారు,కానీ అది నిజం కాదని చెప్పారు..రాష్ట్ర వ్యాప్తంగా 87 శాతం మందికి పైగా సంక్షేమ పథకాలు అందుకున్నారని, వారంతా వైఎస్ఆర్ సిపికి ఓటు వేశారని చెప్పారు.టిడీపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి డబ్బుతోనే రాజకీయం చేయాలని చూశారని చెప్పారు. పార్లమెంటులోని వివిధ నియోజకవర్గాలలో 100 కి 100 శాతం కి పైగా డబ్బు పంచారు కానీ ఓటింగ్ శాతం 60కి మించలేదన్నారు. టిడిపి వారే అంటున్నారన్నారు..జిల్లాలో అన్ని సీట్లు గెలవ బోతున్నామని , అన్ని విధాలుగా జిల్లాను అభివృద్ధి చేస్తానని బారోసా ఇచ్చారు.. వైఎస్అర్ సిపి సిటి నియోజకవర్గంలో ఓడిపోతారని మొదట్లో అనుమానం వ్యక్తమైన నెల్లూరు సిటీ అభ్యర్థి ఖలీల్ నారాయణపై గెలవబోతున్నారని చెప్పారు. కోవూరు, నెల్లూరు సిటీ నియోజక వర్గాల్లో ఓటర్లకు 100 కి 100 శాతం డబ్బులు పంచారు, కానీ ప్రజలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి పట్టం కట్ట బోతున్నాని స్పష్టం చేశారు. జిల్లా లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలవడం కోసం అందరం కలిసి పనిచేశారని కొనియాడారు.నెల్లూరు జిల్లా లో ఇంత శాతం ఓటింగ్ రావడం సంతోషంగా ఉందన్నారు..ప్రజలు సంక్షేమ పథకాలు మళ్లీ తీసుకోవాలనే ఉద్దేశ్యం తో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీనీ మళ్ళీ గెలిపించుకోబోతున్నారని చెప్పారు. నెల్లూరు లో రౌడీయిజాన్ని అణగదొక్కుతామని చెప్పుకొచ్చారు.నెల్లూరు జిల్లా లో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, రూప్ కుమార్ యాదవ్ రౌడీయిజం సహించబోమని స్పష్టం చేశారు..మాజీ మంత్రి నారాయణ ఆటలు ఇక సాగవని హెచ్చరించారు.జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఉత్సాహంగా అధిక సంఖ్యలో ఓటు హక్కు వినియోగించుకోవడం సంతోషంగా ఉందన్నారు.. జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు తోనే ప్రజలు అధిక సంఖ్యలో ఓటు హక్కు వినియోగించు కున్నారని తెలిపారు.జిల్లా లో అన్నీ నియోజకవర్గాల్లో 2019 కన్నా అత్యధిక మెజారిటీతో గెలుస్తామని తెలిపారు.. విజయసాయిరెడ్డి వచ్చాక జిల్లా లో వైసిపి పార్టీ లో కొత్త ఉత్సాహం వచ్చిందని చెప్పారు.

మాట్లాడుతున్న నెల్లూరు వైసిపి పార్లమెంటు అభ్యర్థి విజయసాయిరెడ్డి

ఓటు హక్కు వినియోగించుకున్న 'ఉదయగిరి'ఎంఎల్ఎ అభ్యర్థులు

ప్రజాశక్తి-ఉదయగిరి

పలు ప్రాంతాలలో ప్రశాంతంగా జరుగుతున్న ఎన్నికల పోలింగ్ బూత్‌లో కాంగ్రెస్ పార్టీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీ ఎంఎల్ఎ అభ్యర్థులు తమతమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సోమవారం బ్రాహ్మణపల్లిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి తన ఓటుహక్కును సద్వినియోగం చేసుకున్నారు. వింజమూరు మండలంలో టిడిపి ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ వారి ఓటుహక్కును సద్వినియోగం చేసుకున్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ సోము అనిల్‌కుమార్ రెడ్డి కలిగిరిలో వారి ఓటును కాంగ్రెస్ పార్టీకి వేసి వారు ప్రజలను ప్రశాంత వాతావరణంలో ఓటుహక్కు వినియోగించుకోవాలని ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం నియోజకవర్గంలో పలు పోలింగ్ కేంద్రాలను విస్తృతంగా సుడిగాలి పర్యటన చేశారు.


మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

కాకర్ల సురేష్

సోము అనిల్‌కుమార్‌రెడ్డి

పోలింగ్ బూత్‌లను పరిశీలిస్తున్న కోవూరు టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

పోలింగ్ కేంద్రంలో పరిశీలన

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఓటు వేసేందుకు క్యూ లైన్లో ఓటర్లు బారులు తీరారని, ప్రశాంతంగా ఎన్నికలు జరుగుతున్నాయని, అయితే ఒకటి, రెండు ప్రాంతాల్లో కావాలనే అధికార పార్టీ ఘర్షణ చర్యలకు పాల్పడిందని కోవూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రశాంతిరెడ్డి అన్నారు.

కోవూరులోని వచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను. జెబీఆర్, ప్రభుత్వ పాఠశాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను సోమవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలోకి వెళ్లి పోలింగ్ శాతం, తదితర విషయాలపై ఆమె అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓ వృద్ధుడు వీల్‌చైర్‌లో ఓటేసేందుకు వస్తుండడం చూసి ఆయన ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఇంతా మల్లారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు గాదిరాజు అశోక్ కుమార్, జనసేన నేతలు శ్రీనివాసులురెడ్డి, హరికుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కావలి నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు

ప్రజాశక్తి-కావలి.

ఎండను సైతం లెక్క చేయక పెద్ద ఎత్తున తరలొచ్చి, క్యూ లైన్ లో బారులు తీరి, ఎంతో సమయం వేచి ఉండి కావలి అభివృద్ధి చెందాలి. అరాచక పాలన పోవాలి అనే ఓకే ఒక లక్ష్యంతో, తనపై నమ్మకంతో ఎన్డీఏ కూటమికి ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానని టీడీపీ అభ్యర్థి దగుమాటి (కావ్య)వెంకటకృష్ణా రెడ్డి అన్నారు . కావలి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని విజయం వైపు అడుగులు వేసేలా ముందుకు నడిపించిన కూటమి నాయకులు, వారి మార్గదర్శకంలో నడిచి విజయానికి చేరువ చేసిన కార్యకర్తలకు, అభిమానులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు . మీ అందరి సహకారంతో కావలి అభివృద్ధికి కృషి చేస్తానని, కావలికి కాపు కాస్తానని తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.

ప్రజలు సిపిఎంను ఆదరిస్తున్నారు..

-సిపిఎం అభ్యర్థి మూలం రమేష్

ప్రజాశక్తి-నెల్లూరు

సార్వత్రిక ఎన్నికల సందర్భంగా నగర నియోజకవర్గ పరిధిలోని 53,54 డివిజన్ల పరిధిలో ప్రజలు సిపిఎంను ఆదరిస్తున్నారని నగర నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న ఆ పార్టీ అభ్యర్థి మూలం రమేష్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం వెంకటేశ్వరపురం ప్రాంతంలోని నగర పాలక ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన 16వ నెంబరు పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

గతంలో ఎన్నడూ లేని విధంగా పోలింగ్ కేంద్రాల్లో మాక్ పోలింగ్ ప్రక్రియ ప్రారంభించక ముందే ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు బారులు తీరి నిలు చున్నారంటే ప్రభుత్వ పాలనపై ఎంత మేరకు వ్యతిరేకత నెలకొని ఉన్నదో అర్థం చేసుకోవాలన్నారు. ఏదేమైనప్పటికీ ఓటర్లు అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోని ప్రజాసమస్యలపై చట్ట సభల్లో గళం వినిపించే నాయకులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

అనంతరం నగర నియోజకవర్గం పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలు సందర్శించి పోలింగ్ జరుగుతున్న తీరుతెన్నులను ఆయన పరిశీలించారు. సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్‌తో కలిసి ఆయన పర్యటించారు

ప్రజాశక్తి
www.prajasakti.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా
మంగళవారం 14 మే 2024

ఓటు హక్కును వినియోగించుకున్న అభ్యర్థులు, అధికారులు

ప్రజాశక్తి-నెల్లూరు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు, ప్రముఖులు, అధికారులు వారి వారి ఓటు హక్కును వినియోగించు కున్నారు. సాధారణ ఓటర్ల మాదిరిగానే పోలింగ్ కేంద్రాలకు వెళ్లిన వారు క్యూలైన్లో నిలబడి ఓటు వేశారు. ఇండియా కూటమి బలపరిచిన నగర అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి మూలం రమేష్ వెంకటేశ్వరపురం ప్రాంతం లోని నగర పాలక ఉన్నత పాఠశాల ఆవరణంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన 16వ నెంబరు పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. నెల్లూరు టిడిపి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, వారి కుటుంబసభ్యులు నగరంలోని మాగుంట లే అవుట్ లో ఉన్న ఎస్.ఆర్.కే. ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. నెల్లూరు పార్లమెంట్ స్థానానికి వైసిపి అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థి విజయసాయిరెడ్డి నగరం లోని కొండాయపాళెం స్కూల్లో ఓటు హక్కును వినియోగించుకు న్నారు. సతీమణి సునందారెడ్డి, కుమార్తె నేహారెడ్డి, తల్లి సుజాతమ్మతో కలిసి ఓటు వేశారు. నగర టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ మంత్రి పొంగూరు నారాయణ తన ఓటు హక్కును రామలింగాపురం నీటి పారుదల శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో వినియోగించు కున్నారు. నగర వైసిపి అభ్యర్థి ఎండి ఖలీల్ అహ్మద్ జెండావీధిలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. రూరల్ వైసిపి అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి, ఆయన సతీమణి, కుమార్తెతో కలిసి ఓటు హక్కును కస్తూరుదేవి స్కూల్‌లోని పోలింగ్ కేంద్రంలో వినియోగించు కున్నారు. నగర టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తన కుటుంబసభ్యులతో కలిసి మాగుంట లే అవుట్ లోని ఎస్.ఆర్.కే. ఇంగ్లీష్ మీడియం స్కూల్ 176 పోలింగ్ బూత్ లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా కలెక్టర్ హరినారాయణన్ తన సతీమణితో కలిసి నగరంలోని డికేడబ్ల్యు కళాశాల పోలింగ్ బూత్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. సర్వేపల్లి టిడిపి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అల్లీపురంలో ఓటు హక్కును వినియోగించుకు న్నారు. సర్వేపల్లి వైసిపి అభ్యర్థి కాకాణి గోవర్ధన్ రెడ్డి తమ కుటుంబసభ్యులతో కలిసి పొదలకూరు మండలం, తోడేరులో ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. ఆత్మకూరు టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం రామ నారాయణరెడ్డి నగరంలోని సంత పేటలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆత్మకూరు, ఉదయగిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థులు మేకపాటి విక్రమ్ రెడ్డి, మేకపాటి రాజగోపాల్ రెడ్డి, వైసిపి మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి వారి స్వగ్రామం బ్రాహ్మణ పల్లి ప్రాంతంలోని పోలింగ్ కేంద్రంలో ఓటుహక్కును వినియోగించు కున్నారు. మాజీ మంత్రి, నరసరావుపేట లోక్‌సభ వైసిపి అభ్యర్థి పోలుబోయిన అనిల్‌కుమార్ యాదవ్, కొండాయపాళెం ప్రాథమికోన్నత పాఠశాలలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. నగర నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్ ఓటు హక్కును డికె కళాశాలలో వినియోగించుకున్నారు. ఉదయగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ వింజమూరులో ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీళ్లే కాకుండా జిల్లాకు చెందిన రాజకీయ ప్రముఖులు, అధికారులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

వెంకటేశ్వరపురంలో ఓటు వేసిన సిపిఎం అభ్యర్థి మూలం రమేష్

వింజమూరులో ఓటు వేసిన కాకర్ల సురేష్

బ్రాహ్మణపల్లిలో ఓటు వేసిన ఆత్మకూరు, ఉదయగిరి వైసిపి అభ్యర్థులు

ఓటు వేసిన కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి రాజు

కస్తూరిదేవి స్కూల్లో ఓటు వేసిన ఆదాల దంపతులు

కావలిలో ఎంఎల్ రామిరెడ్డి ఓటు

ఓటు వేసిన ఆత్మకూరు టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం

తోడేరులో కాకాణి కుటుంబసభ్యులు

నీటిపారుదలశాఖ కార్యాలయంలో నారాయణ దంపతులు

అల్లీపురంలో ఓటు వేసిన సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

డికెడబ్ల్యు కళాశాలలో కలెక్టర్ దంపతులు

ఓటు వినియోగించుకున్న కమిషనర్

ఓటు వినియోగించుకున్న వేమిరెడ్డి దంపతులు

ఓటు వినియోగించుకున్న మేకపాటి రాజమోహన్‌రెడ్డి

ఓటు వినియోగించుకున్న వైసిపి ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి

ఓటు వినియోగించుకున్న కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

కావ్యక్రిష్ణారెడ్డి

అధ్వానంగా నెల్లూరు - తాటిపర్తి రోడ్డు

- నిద్రావస్థలో అధికారులు
- భయాందోళనలో ద్విచక్ర వాహనదారులు

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు రూరల్ మండలంలోని నెల్లూరు నుంచి తాటిపర్తికి వెళ్లే రోడ్డు గుంతలమయంగా మారి అధ్వానంగా తయారైంది. ఆ రోడ్డుపై ప్రయాణించాలంటే వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. వృద్ధులు, గర్భిణులు సైతం ఆ రోడ్డుపై ప్రయాణించాలంటే తీవ్ర ఇబ్బందులకు గురైన సంఘటనలు కోకొల్లలు. అత్యవసర పరిస్థితుల్లో నెల్లూరుకు ఆస్పత్రులకు వెళ్లాంటే ఆరోడ్డుపై గుంతల కారణంగా మార్గం మధ్యలోనే ప్రాణాలు పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అటువంటి సంఘటనలు కూడా జరిగినట్లు సమాచారం. గత నాలుగేళ్లుగా ఈ రోడ్డు పరిస్థితి అధ్వానంగా తయారైంది. ఎన్నో దఫాలు పత్రికల్లో, న్యూస్ ఛానల్‌లో ఈ రోడ్డుపై కథనాలు వెలువడినా రోడ్డు నిర్మాణం చేపట్టే నాయకులు, అధికారులు లేకుండా పోయారు. గత పదేళ్లుగా ఎంఎల్ఎగా ఉన్న కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి రోడ్డు నిర్మాణంపై చర్యలు తీసుకోలేదు. గతేడాది ఆ రోడ్డును జెసిబితో తవ్వించి కంకర పోశారు. అనంతరం ఆయన వైసిపికి రాజీనామాతో రూరల్ మండల ఇన్‌ఛార్జిగా బాధ్యతలు చేపట్టిన ఆదాల ప్రభాకర్‌రెడ్డి దానిని ముందుకు తీసుకుపోలేక పోయారు. అక్కడక్కడ లింక్‌లను కలిపి మరమ్మతులు చేపట్టినా ఆ రోడ్డుపై ప్రయాణించాలంటే ఆయా పరిధిలోని గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఎంతోమంది ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు ఆరోడ్డుపై నిత్యం ప్రయాణం సాగిస్తుంటారు. అయినా రోడ్డునిర్మాణంపై వారికి బాధ్యతే లేకుండా పోయింది. ఇకనైనా సంబంధిత అధికారులు, పాలకులు రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

అధ్వానంగా తయారైన రోడ్డు

జిల్లావ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతం

- కొన్ని చోట్ల ఈవిఎంల మొరాయింపు
- చిన్నపాటి ఘర్షణలు

ప్రజాశక్తి-డెస్క్

నెల్లూరు జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదు.కొన్ని చోట్ల చిన్నపాటి ఘర్షణలు చోటుచేసుకున్నాయి. పోలీసుల రాకతో అవి సర్దుమణిగాయి. అదేవిధంగా ఈవిఎంలు కొన్ని మొరాయించాయి. వాటిని మరమ్మతులు చేయడంతో కొంత పోలింగ్ ఆలస్యమైంది. ప్రజలు పోలింగ్ బూత్‌ల వద్ద పెద్ద సంఖ్య క్యూలో నిలుచున్నారు. ఈ సారి పోలింగ్ శాతం పెరిగే అవకాశం ఉంది.

చిన్నపాటి వివాదాలు

చేజర్ల: మండలంలో కొంత టిడిపి, వైసిపి నాయకుల మధ్య చిన్న ఘర్షణ జరిగింది.పోలీసులు జోక్యం చేసుకోవడంతో సర్దుమణిగింది.

మర్రిపాడు:మండలంలోని చుంచులూరుపాడులో టిడిపి, వైసిపి నాయకుల మధ్య స్వల్ప వివాదం జరిగింది. పోలీసుల జోక్యంతో వివాదం సర్దుమణిగింది.

మనుబోలు: మండలంలోని కాగితాలపూర్‌లో పోలింగ్ సందర్భంగా ఉద్రిక్త చోటుచేసుకుంది. టిడిపి, వైసిపి నాయకుల మధ్య చోటుచేసుకున్న వివాదం తీవ్రమై తోపులాటకు దారితీసింది. పోలీసులు వెంటనే రంగ ప్రవేశం చేసి పరిస్థితి అదుపులోకి తీసుకొచ్చారు.

వెంకటాచలం: మండలంలోని అనికేపల్లి గ్రామంలో పోలింగ్ కేంద్రం వద్ద ఓట్లు వేసేందుకు క్యూలైన్లో నిల్చుకొని ఉన్న ఓటర్లను వైసీపీ నాయకులు ప్రలోభాలకు గురి చేస్తుండడంతో టీడీపీ మండల అధ్యక్షుడు గుమ్మడి రాజా యాదవ్ తో కలిసి టిడిపి నాయకులు వాగ్వాదానికి దిగారు. అధికారులతో వైసిపి నాయకులు వ్యవహరిస్తున్న తీరుపై ప్రశ్నించారు. దీంతో అధికారులు, పోలీసులు వైసిపి నాయకులను పోలింగ్ కేంద్రం వద్ద నుంచి పంపించి వేశారు.

సంగం: మండలంలోని చెన్నవరప్పాడులో పోలింగ్ కేంద్రం సమీపంలో టిడిపి, వైసిపివార మధ్య స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. ఓమహిళ ఓటేసే విషయంలో చెలరేగిన వివాదం ఇరుగ్రూపుల మధ్య స్వల్ప ఘర్షణ నెలకొంది. ఈగొడవలో ఒకరికి గాయాలయ్యాయి.సంఘటనా స్థలానికి పోలీసులు రావడంతో ఇరు గ్రూపులను చెదరగొట్టారు.

కావలిరూరల్:మండలంలోరి ముసునూరు జెడ్‌పి పాఠశాలలో టిడిపి, వైసిపి నాయకల మధ్య కొంత ఘర్షణ నెలకొంది. పోలీసుల రాకతో ఇరువురును చెదరగొట్టారు.

పొదలకూరు:మండలంలోని కొన్ని చోట్ల వైసిపి, టిడిపిల మధ్య స్వల్ప ఘర్షణ చోటుచేసుకుంది. పోలీసులు ఇరువురిని మందలించడంతో వివాదం సర్దుమణిగింది.

అభ్యర్థులు వినియోగించుకున్న ఓటు హక్కు

నెల్లూరు నగర నియోజకవర్గ: అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి మూలం రమేష్ వెంకటేశ్వరపురం నగరపాలక ఉన్నత పాఠశాల 16వ నెంబరు బూత్‌లో ఓటు హక్కు వినియోగించుకున్నారు.

పలుచోట్ల ఈవిఎంల మొరాయింపు
గుడ్లూరులో గంటకు పైగా ఆగిన పోలింగ్

గుడ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 184 నెంబర్ బూత్‌లో ఈవిఎం పనిచేయకుండా పోవడంతో గంటకు పైగా పోలింగ్ నిలిచిపోయింది ఉదయం 6 గంటల సమయానికి వందలాది మంది ఓటర్లు ఓటు వేసేందుకు క్యూలో ఉండగా ఈవిఎం యంత్రం మొరాయించడంతో ఓటర్లు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు గంట సమయం తర్వాత ఈవిఎం మరమ్మతులు చేశారు. దీంతో పోలింగ్ ప్రక్రియ ఆలస్యంగా ప్రారంభమైంది. సోమవారం ఉదయం 10 గంటల సమయానికి ఓటర్లు రద్దీ విపరీతంగా పెరగడంతో తాగునీటి కోసం పలువురు ఓటర్లు దాహం కేకలు వేశారు.

వరికుంటపాడు:మండలంలో ఈవిఎంల మొరాయింపు జరిగింది. దాంతో కాసేపు ఓటింగ్ సరళి ఆగిపోయింది.కొద్దిసేపు ఈవిఎంలను మరమ్మతులు చేశారు. పోలింగ్ కాస్త ఆలస్యమైంది.

ఆదిత్యడిగ్రీ కాలేజీలో..

భగత్‌సింగ్ కాలనీలో..

బిట్రగుంటలో ఎంఎల్ఎ రామిరెడ్డి

బూత్‌లో పరిశీలిస్తున్న ప్రశాంతిరెడ్డి

గుడ్లూరులో..

కావలిలో...

ఓటువేసేందుకు వచ్చిన కిమ్స్ హాస్పిటల్ కార్డియాలజిస్ట్ రాజు

కోవూరు మండలం గంగవరంలో...

కోవూరు పోతిరెడ్డిపాలెంలో..


లేగుంటపాడులో..

మర్రిపాడులో..

ఎన్‌టిఆర్ నగర్‌లో..

రాజుపాలెంలో పోలంరెడ్డి

సంగంలో...

వలేటివారిపాలెంలో..

కావలి స్వతంత్ర అభ్యర్థి పసుపులేటి సుధాకర్ దంపతులు

ఉలవపాడులో...

కుటుంబసభ్యులతో మాజీ ఎంఎల్ఎ కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి

కోవూరులోని మోడేగుంట అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో..

ఓటు వినియోగించుకున్న బీద రవిచంద్ర

ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

ఎఎస్‌పేటలో..

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని అన్ని గ్రామాల పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఉదయం కాస్త మందకోడిగా సాగిన పోలింగ్ 10 గంటల తర్వాత ఊపందుకొంది. అక్కడక్కడ ఈవిఎంలు మొరాయించగా అధికారులు అప్పటికప్పుడే అప్రమత్తమై ఈవిఎంలను సరి చేయడంతో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. అక్కడక్కడ చెదురుముదురు ఘటనలు మినహా అన్ని గ్రామాల్లో పోలింగ్ సజావుగా సాగింది. పోలింగ్ కేంద్రాల వద్ద అధికారులు ఓటర్ల కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. సమస్యాత్మక గ్రామాల్లో పోలీసులు సిఆర్‌పిఎఫ్ బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశారు. మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను వైసిపి టిడిపి అభ్యర్ధులు ఆనం రామనారాయణరెడ్డి, మేకపాటి విక్రమ్ రెడ్డిలు పరిశీలించారు. అనుమసముద్రం గ్రామంలో వైసిపి మండల కన్వీనర్ పందిళ్ళపల్లి సుబ్బారెడ్డి ఆయన సతీమణి జెడ్‌పిటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ తమ ఓటు హక్కును వినియోగించుకోగా, శ్రీకొలను గ్రామంలో మండల పరిషత్ అధ్యక్షురాలు పి.పద్మజా రెడ్డి దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. హసనాపురం గ్రామంలో టిడిపి మండల కన్వీనర్ రమేష్ నాయుడు తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. మండలంలో అన్నిచోట్ల పోలింగ్ ప్రశాంతంగా జరగడంతో అధికారులు నాయకులు ఊపిరి పీల్చుకున్నారు. 5గంటలకు మండలంలో సుమారు 70శాతం ఓట్లు పోలైనట్లు తహశీల్దార్ తెలియజేశారు.

సంగంలోని పోలింగ్ కేంద్రంలో ఆనం రామనారాయణరెడ్డి

ప్రజాశక్తి-సంగం

మండలంలోని చెన్నవరప్పాడు గ్రామంలోని పోలింగ్ కేంద్రం సమీపంలో ఇరు పార్టీల వారి మధ్య స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. గ్రామంలో ఓ మహిళ ఓటు వేసే విషయంలో చెలరేగిన వివాదం ఇరు వర్గాల మధ్య ఘర్షణకు దారి తీసింది. ఈ గొడవలో ఒకరికి గాయాలయ్యాయి. గ్రామానికి చేరుకున్న సిఐ రవినాయక్ ఇరువర్గాలను చెదరగొట్టారు.

సంగం జెడ్‌పి హై స్కూల్‌లో పోలింగ్ కేంద్రాలను వైసిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి సందర్శించారు. పోలింగ్ బూత్‌లలో ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. వైసిపికి మంచి అనుకూల వాతావరణం ఉందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి ప్రజల నుండి మంచి స్పందన వస్తోందన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విడవలూరులో...

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని అన్ని పంచాయతీలలో సోమవారం ఓటర్లు తమ ఓటుహక్కును ఎండను సైతం లెక్కచేయకుండా ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎంఎల్‌ఎ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జెడ్‌పి బాలుర ఉన్నత పాఠశాలలో ఎన్నికలు జరుగుతున్న తీరును పరిశీలించారు. అలాగే నియోజకవర్గ శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అన్ని పోలింగ్ బూతులలో ఓటర్లను పలకరించి తమ ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో వజ్రాయుధం లాంటి ఓటు హక్కును వినియోగించుకోవడంపై ఆనందం వ్యక్తం చేశారు.

బిట్రగుంటలో..

ప్రజాశక్తి-బిట్రగుంట : సోమవారం జరిగిన శాసనసభ పార్లమెంటు ఎన్నికలు బోగోలు మండలంలోని 52 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఎన్నికల సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉదయం ఏడు గంటల నుండి పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీశారు. ఎండను సైతం లెక్కచేయకుండా మహిళలు, యువత, వృద్ధులు పెద్దసంఖ్యలో పాల్గొని వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల ఆంక్షలు ఉండడంతో పోలింగ్ బూత్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడంతో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.

మర్రిపాడులో...

ప్రజాశక్తి-మర్రిపాడు

మండల వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల పోలింగ్ 85శాతంతో ప్రశాంతంగా ముగిసింది. దూర ప్రాంతాల నుండి వచ్చిన గ్రామీణ ప్రాంతాల్లో ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు చాలా ప్రాంతాల్లో ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాల వద్ద సమయానికి ముందే బారులు తీరారు. బ్రాహ్మణపల్లిలో ఎంఎల్‌ఎ విక్రమ్ రెడ్డి, వారి కుమార్తె, ఉదయగిరి ఎంఎల్‌ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి, మాజీ ఎంపి రాజమోహన్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు, కంపసముద్రంలో జెడ్‌పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకున్నామని మళ్లీ ఐదేళ్లు ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. వచ్చే ఐదేళ్లలో రాష్ట్రం ఇండియాలో నంబర్ వన్ స్థానంలో ఉంటుందన్నారు. ఐదేళ్లలో రాష్ట్రంలో శాంతి భద్రతలకు ఆటంకాలు లేవని, ప్రజలు పోలీస్ స్టేషన్‌కు వెళ్లడం లేదని కేసులు లేవని పేర్కొన్నారు. టిడిపి నాయకులు పాతరోజులలో శాంతి భద్రతలకు ఎలా విఘాతం కలిగించారో అలా తీసుకురావాలని చూస్తున్నారని విమర్శించారు. అలాంటి వాటికి తావివ్వకుండా రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని తెలియజేశారు.

ఓటుహక్కు వినియోగించుకున్న కాకర్ల

ప్రజాశక్తి-ఉదయగిరి

కుటుంబ సభ్యులతో కలసి ఉదయగిరి టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. సోమవారం ఇంచుమూరు మండలంలో ఉదయగిరి ఉమ్మడి ఎంఎల్‌ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ కుటుంబ సభ్యులతో కలిసి జెడ్‌పి బాలుర ఉన్నత పాఠశాలలో క్యూ లైన్‌లో వెళ్లే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజాస్వామ్యంలో వజ్రాయుధం లాంటి ఓటుహక్కును తమ కుటుంబ సభ్యులతో కలిసి వినియోగించుకోవడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఆయనతోపాటు తల్లిదండ్రులు కాకర్ల సుబ్బానాయుడు కాకర్ల మస్తానమ్మ సోదరుడు కాకర్ల సునీల్ తదితరులు ఉన్నారు.

'ఆత్మకూరు'లో ఎన్నికలు ప్రశాంతం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మండల పరిధిలోని పలు పట్టణ గ్రామాలలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఆత్మకూరు ఆర్‌డిఒ కె.మధులత ఆధ్వర్యంలో అధికారుల పర్యవేక్షణ మధ్య ఎన్నికలు సజావుగా జరిగాయి. మండలంలోని పలు గ్రామాలలో ఈవిఎంలు మొరాయించడంతో ఓటర్లు ఇబ్బంది పడ్డారు. గంటపాటు ఓటర్లు క్యూ లైన్‌లలో నిరీక్షించి ఇబ్బందులు. ఎన్నికల అధికారులు పర్యవేక్షణలో నిఘా కెమెరాలు మధ్య పోలింగ్ జరిగింది. వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంఎల్‌ఎ అభ్యర్థి ఎంఎల్‌ఎ విక్రమ్ రెడ్డి, కూటమి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి, మాజీ జెడ్‌పి చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రారెడ్డి, మాజీ ఎంఎల్‌ఎ కొమ్మి లక్ష్మయ్య నాయుడు, మెట్టుకురు ధనుంజయ రెడ్డి, డాక్టర్ ఆదిశేషయ్య, ఎంపిపిలు జెడ్‌పిటిసిలు ప్రజాప్రతినిధులు పోలింగ్ జరుగుతున్న తీరును ఆయా మండలాల్లో పరిశీలించారు ఉదయం 6 గంటలకే ఎన్నికల ఏర్పాట్లు సిద్ధం చేశారు. పట్టణం, గ్రామాలలోనూ ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకోవడానికి ఉదయం 6 గంటల నుండి పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు 8శాతం ఓట్లు పోలయ్యాయి. 10 గంటల నుండి ఒంటిగంట వరకు15.62 శాతం ఓట్లు పోలయ్యాయి. 1 గంట నుండి 3 గంటల వరకు 52.06 శాతం ఓట్లు పోలయ్యాయి. 3 గంటల నుండి 5 గంటల వరకు 67.21 శాతం ఓట్లు పోలయ్యాయి.

నెల్లూరుపాళెం పోలింగ్‌బూత్‌లో బారులు తీరిన ఓటర్లు

గవర్నమెంట్ హైస్కూల్‌లో...

కరటంపాడులో వీల్‌చైర్‌లో ఓటు వేసిన వృద్ధురాలు

పలుచోట్ల వాగ్వాదం, తోపులాటలు..

ప్రజాశక్తి-ఉదయగిరి : నియోజకవర్గ పరిధిలో ప్రశాంత వాతావరణంలో జరుగుతున్న ఎన్నికల వాతావరణంలో పలుచోట వాగ్వాదాలు తోపులాటలు జరిగాయి. సోమవారం ఉదయగిరిలో 52వ పోలింగ్ కేంద్రం వద్ద వైసిపి, టిడిపి నాయకులు తోపులాట చోటుచేసుకుంది. పోలీసులు రంగప్రవేశం చేయడంతో వివాదం సద్దుమణిగింది. వింజమూరు ఉన్నత పాఠశాల పోలింగ్ బూత్ వద్ద వైసిపి, టిడిపి నేతల మధ్య వాగ్వివాదం పోలీసుల జోక్యంతో సద్దుమనిగిన వివాదం. అనంతరం రకాల వర్షంతో పోలింగ్ స్టేషన్‌లలో అంతరాయం కలగడంతో ఓటర్లు అనేక ఇబ్బందులతోపాటు ఓటరు పోలింగ్ అధికారుల సిబ్బందికి వేసిన టెంట్లు కూలిపోవడంతో తృటిలో తప్పిన పెను ప్రమాదాలు దానితో ఇంకా పలు ప్రాంతాలలో 8:30 అయిన జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఓట్లు ప్రక్రియ కొనసాగిస్తున్నారు.

ఓటు వేసిన మేకపాటి కుటుంబ సభ్యులు

ప్రజాశక్తి-ఉదయగిరి

కుటుంబ సభ్యులతో కలసి ఓటు హక్కును మేకపాటి కుటుంబ సభ్యులు ఎంఎల్‌ఎ అభ్యర్ధులు మేకపాటి రాజగోపాల్ రెడ్డి విక్రమ్‌రెడ్డి వినియోగించుకున్నారు. సోమవారం బ్రాహ్మణపల్లిలో మేకపాటి కుటుంబ సభ్యులతో క్యూ లైన్‌లో వెళ్లే తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ప్రజాస్వామ్యంలో వజ్రాయుధం లాంటి ఓటు హక్కును తమ కుటుంబ సభ్యులతో కలిసి వినియోగించుకోవడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఏడాది యువత మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా ఓటు హక్కు వినియోగించుకోవడం సంతోషంగా ఉందన్నారు.

ప్రజాసేవ కోసమే వచ్చా.. : కాకర్ల

ప్రజాశక్తి-ఉదయగిరి



ప్రజాసేవకై వచ్చాను ఆశీర్వదించండి అంటూ ఉదయగిరి ఉమ్మడి ఎంఎల్‌ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ వింజమూరు ఈశాన్య దిక్కున వేంచేసియున్న కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ శ్రీనివాసుని ఆశీస్సులు అందుకున్న ఆయన కుటుంబ సభ్యులతో కలసి ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి తరలి వెళ్లారు. ఈ పూజా కార్యక్రమంలో కాకర్ల సురేష్ తల్లిదండ్రులు కాకర్ల సుబ్బానాయుడు, కాకర్ల మస్తానమ్మ, సోదరుడు కాకర్ల సునీల్, కుమారుడు సంహేత్, కాకర్ల వెంకట్, మాలేపాటి చైతన్య, రోశయ్య, ప్రసాదు తదితరులున్నారు.

పలుచోట్ల పోలింగ్ ప్రశాంతం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

జిల్లాలోని పలుచోట్ల పార్లమెంటుకు, అసెంబ్లీకు జరిగిన పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. సర్వేపల్లి నియోజకవర్గంలో కొన్ని చెదురుమదురు ఘటనలు, మరికొన్ని కేంద్రాల్లో ఈవిఎంల మొరాయింపులు మినహాయిస్తే పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగింది. నియోజకవర్గంలోని తోటపల్లిగూడూరు, ముత్తుకూరు, వెంకటాచలం, మనుబోలు, పొదలకూరు మండలాల్లోని 2.30 లక్షల ఓటర్లకు గాను 339 పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అధికారులు ఏ ర్పాటు చేశారు. ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైనప్పటి నుంచి 9 గంటల వరకు పలు కేంద్రాల్లో 10 శాతం పైగానే పోలింగ్ నమోదు కావడం విశేషం. 11 గంటలకు 24.30, మధ్యాహ్నం 2 గంటలకు 42.40, సాయంత్రం 5 గంటలకు 72.90 శాతం వంతున ఓటింగ్ శాతం నమోదయ్యింది. 2019 సార్వత్రిక ఎన్నికల్లో 2.19 లక్షల ఓట్లకు గాను 1,89,299 ఓట్లు పోలయ్యాయి. ఈ మేరకు 88.41 శాతం పోలింగ్ జరిగింది. 2024 ఎన్నికల్లో కేవలం మరో గంటలో పోలింగ్ ప్రక్రియ ముగియనుండగా అంటే సాయంత్రం 5గంటలకు వరకు 72.90 శాతం నమోదు కావడం గమనార్హం. ఈ దాంతో పోలింగ్ శాతం బాగా పెరుగుతుందన్న అందరి

టిపి గూడూరులో

విడవలూరులో బారులు తీరిన దృశ్యం

ఊహలు, అంచ నాలు తప్పాయి. తమ ఓటు హక్కును వినియోగించు కొనేందుకు ఓటర్లు అ త్యంత ఆసక్తి కనబరిచారు. వృద్ధులు సైతం ఎంతో ఓపికతో తమ ఓటు హక్కు ను వినియోగించు కోవడం గమనార్హం. వైసిపి అభ్యర్థి, మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తన సొంత గ్రామం పొదల కూరు మండలం తోడేరులో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేశారు. టిడిపి (కూటమి) అభ్యర్థి, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్వగ్రామం నెల్లూరు రూరల్ మండలం అల్లీపురంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం సోమిరెడ్డి సర్వేపల్లి ని యోజకవర్గంలోని ఐదు మండలాల్లో పర్యటించి పోలింగ్ సరళిని పరిశీలించి అనుచరులకు సలహాలు ఇచ్చి పోలింగ్ సరళి ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైసిపి తోటపల్లిగూడూరు మండల కన్వీ నర్ ఉప్పల శంకరయ్య గౌడ్, ఎంపీపీ స్వర్ణలత దంప తులు తమ బిడ్డలతో కలిసి తమ గ్రామం అనంతపురంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఏదేమైనా రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో పోలింగ్ ప్రక్రియలో ఉద్రిక్తత నెలకొన్నప్పటికి సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రశాంతంగా ముగియడంతో అందరూ హాయిగా ఊపిరి పీల్చుకున్నారు.

విడవలూరులో

మండల పరిధిలోని అన్ని పంచాయతీలలో సోమవారం ఓటర్లు తమ ఓటు హక్కును ఎండను సైతం లెక్కచేయకుండా ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జెడ్పి బాలుర ఉన్నత పాఠశాలలో ఎన్నికలు జరుగుతున్న తీరును పరిశీలించారు. నియోజకవర్గ శాసనసభ్యులు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అన్ని పోలింగ్ బూత్‌లలో ఓటర్లను పలకరించి తమ ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు ప్రజాస్వామ్యంలో వజ్రాయుధం లాంటి ఓటు హక్కును వినియోగించుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

తోటపల్లిగూడూరు: మండల వైసిపి కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, ఎంపీపీ స్వర్ణలత దంపతులు తమ స్వగ్రామం అనంతపురంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వారు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేశారు. ఈ సందర్భంగా శంకరయ్య మాట్లాడుతూ ప్రజలు ఓటు వేసేందుకు పోటెత్తారంటే ఈ పరిణామం వైసిపి విజయానికే సూచిక అన్నారు.

పోతిరెడ్డిపాలెంలో బారులు తీరిన దృశ్యం

బారులు తీరిన ఓటర్లు

ప్రజాశక్తి-కోవూరు

మండలంలోని జెబిఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పంచాయతీ ఆఫీస్, లేగుంటపాడు, ఇనమడుగు, వేగూరు, పాటూరు, పోతిరెడ్డి పాలెం, చెర్లో పాలెం, మోడుగుంట, పడుగుపాడు తదితర ప్రాంతాల్లో ఉదయం 7 గంటలకే ఓటు వేసేందుకు ఓటర్లు బారులు తీరారు. మాక్ పోలింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత ఎన్నికల అధికారులు పోలింగును ప్రారంభించారు. చెదురుమదురు సంఘటనలు తప్ప మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఆశించిన మేర పోలీసులు లేకపోవడంతో మండలంలో పలు ప్రాంతాల్లో 144 సెక్షన్ ఆశించిన మేర అమలు కాలేదు. కోవూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆదేశాల మేరకు సెక్టోరియల్ అధికారులు వారికి కేటాయించిన రూట్లలో తిరుగుతూ ఓటర్లను అప్రమత్తం చేశారు. ఎక్కడా కూడా ఈవిఎంలు మొరాయించడం, పోలింగ్ ప్రక్రియ ఆగిపోవడం వంటి సంఘటనలు చోటు చేసుకోలేదు.

టిడిపి నాయకుల సంబరాలు

ప్రజాశక్తి-కావలి.

ఎన్డీఏ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి సోమవారం ముసునూరు జెడిపి హైస్కూల్‌లోని పోలింగ్ బూత్‌లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయాన్నే ఓటు హక్కు వినియోగించుకోవడానికి బారులు తీరిన ప్రజలను చూసి సంతోషం వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వం పై ఉన్న కసి స్పష్టంగా ఓటర్లలో కనబడు తుందన్నారు. రాష్ట్రంలో 160 పైగా సీట్లు కూటమి సాధిస్తుందని తెలిపారు. అనంతరం కావలి పట్టణంలో జరుగుతున్న ఎన్నికల సరళిని ఆయన పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా సౌకర్యాలు కల్పించాలని కోరారు. బారులు తీరిన ఓటర్లు టిడిపికి అనుకూలమన్న సంకేతాలతో సాయంత్రం టిడిపి కార్యాలయంలో సంబరాలు నిర్వహించారు.

ఓటు హక్కు వినియోగించుకున్న 'నారాయణ'

ప్రజాశక్తి-నెల్లూరు

మాజీ మంత్రి, నగర అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న టిడిపి అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ ఓటు హక్కును వినియోగి చుకున్నారు. సోమవారం రామలింగా పురం లోని 166 పోలింగ్ బూత్‌లో నారాయణ తన ఓటు వేశారు. ఈ సందర్భంగా బూత్‌లో పోలింగ్ సరళిని అధికారుల్ని అడిగి తెలుసు కున్నారు. అనంతరం మాజీ మంత్రి పొం గూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. ఈ రోజు ఆంధ్ర రాష్ట్రంలో పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు సజావుగా జరుగుతు న్నాయన్నారు. ఈ నేపథ్యంలో నా ఓటు హక్కును 166వ బూత్‌లో వినియో గించు కున్నా నని చెప్పారు. ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కును వినియో గించుకొని ప్రజా స్వామ్యాన్ని కాపాడాలని కోరారు. ఎందు కంటే ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైందన్నారు.

ఓటు వేసేందుకు వృద్ధుల ఉత్సాహం

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు మండలం గంగవరం, జెబిఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, లేగుంట పాడు, ఇనమడుగు పోలింగ్ కేంద్రాల్లో సోమవారం 75 ఏళ్ల దాటిన వృద్ధులు సైతం శరీరం సహకరి ంచక పోయినా వీల్‌ఛైర్ సహా యంతో, మరో వ్యక్తి సహకారంతో ఓటు వేసేందుకు ఉత్సాహం చూపడం గమనార్హం. ముందుగానే కోవూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి అన్ని పోలింగ్ కేంద్రాల్లో వీల్‌ఛైర్ సదుపాయం ఏర్పాటు చేయడంతో ప్రస్తుతం అవి వృద్ధులకు ఎంతగానో ఉపయో గపడ్డాయి. అన్ని పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న పోలింగ్ అధికారులకు, సిబ్బందికి సంబంధిత సెక్టార్ అధికారులు సకాలంలో వారికి భోజన వసతి కల్పించ డంలో ప్రత్యేక చొరవ తీసుకున్నారు.

1

కనీస సౌకర్యాలు ఏర్పాటు

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు నియోజకవర్గంలో సోమవారం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. నియోజక వర్గం లోని కోవూరు, కొడవలూరు, విడవలూరు, బుచ్చిరెడ్డి పాళెం, ఇందుకూరుపేట మండలాల్లోని 324 పోలింగ్ కేంద్రాల్లో అధికారులు తెల్లవారు జామున 5.30 గంటలకే మాక్ పోలింగ్ నిర్వహించగా ఓటర్లు ఉదయం 6 గంటలకే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరడం జరిగింది. వేసవికాలం కావడంతో ఎండ వచ్చేలోగా

వైద్యపరీక్షలు చేసేందుకు సిద్ధంగా ఉన్న సిబ్బంది

ఓటు వేసి ఇంటికి వెళ్లిపోదామని మహిళలు, వృద్ధులు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకోవడం విశేషం. ఒక లక్ష్యంతో ఓటు వేస్తున్నట్లుగా కన్పించింది. అధికారులు అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు నీడకోసం షామీనాలను ఏర్పాటు చేయడంతో చాలావరకు ఓటర్లు ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తాగు నీరు, ప్రథమచికిత్సను అందించేందుకు వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచారు. ఎవరైనా ఎండకు సొమ్మసిల్లి పడిపోతే వారికి తక్షణమే వైద్యసాయం అందించేం దుకు అన్నీ ఏర్పాట్లు చేశారు. పోలీసులు పెద్ద ఎత్తున భారీ బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది. పోలింగ్ కేంద్రం నుంచి 100 మీటర్ల దూరంలో పార్టీల నేతలు ఎలాంటి ప్రచార చేయకుండా పోలీసులు గట్టి చర్యలు తీసుకున్నారు.


బూత్‌లను పరిశీలిస్తున్న వేమిరెడ్డి

ఘర్షణలు సృష్టించేందుకు వైసిపి యత్నాలు

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు నియోజకవర్గంలో ప్రశాంతంగా జరుగుతున్న ఎన్నికలను వైసిపి కావాలనే రాజకీయం చేసేందుకు జొన్నవాడ, పంచేడు తదితర ప్రాంతాల్లో ఘర్షణ వాతా వరణం సృష్టించేలా చర్యలు చేపట్టిందని. దీనిపై ఎన్నికల అధికారులకు కూడా ఫిర్యాదు చేయడం జరుగుతుందని నెల్లూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. కోవూరులోని జెబిఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం జరుగుతున్న పోలింగ్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఓటింగ్ శాతం ఎంతవరకు జరిగింది.. ఈవిఎం మిషన్లు ఎక్కడైనా మొరాయించాయా అని ఎన్నికల అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేవలం వైసిపి పార్టీ నాయకులు పలు ప్రాంతాల్లో కావాలనే ఈ ఘర్షణ వాతావరణాన్ని సృష్టించారన్నారు. తాము మాత్రం ఎంతో ఓపిగ్గా ప్రశాంతంగా జరిగేందుకు చూస్తున్నా వారు మాత్రం కవ్వింపు చర్యలు కూడా చేపట్టారన్నారు. ఈ విషయాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుం దన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వేమారెడ్డి బాలకృష్ణారెడ్డి, అత్తిపల్లి శివప్రసాద్ రెడ్డి, గాదిరాజ్– అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు నగరంలో పోలింగ్ ప్రశాంతం

ప్రజాశక్తి-నెల్లూరు

చిన్న చిన్న పాటి ఘటనలు మినహా నగర నియోజకవర్గ పరిధిలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగింది. సోమవారం ఉదయం 7 గంటలకంటే ముందుగానే ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకొనేందుకు పోలింగ్ కేంద్రాల ఎదుట బారులు తీరారు. నగరంలోని ఇరిగేషన్ శాఖ కార్యాలయం ప్రాంతంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన 164,168 పోలింగ్ కేంద్రాలు , ఎన్‌టిఆర్ నగర్ ప్రాంతంలోని 208,205 పోలింగ్ కేంద్రాల ఎదుట,భగత్ సింగ్ కాలనీ ప్రాంతంలోని 8,9 పోలింగ్ కేంద్రాల ఎదుట, వెంకటేశ్వరపురం ప్రాంతంలోని 11,12,13,14,15 పోలింగ్ కేంద్రాల ఎదుట ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకొనేందుకు బారులు

నెల్లూరు భగత్‌సింగ్ కాలనీలో

తీరారు. ఆదిత్యా డిగ్రీ , పిజి కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వద్ద మాత్రం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొనేందుకు ఉదయం కాస్తా మందకొడిగా ఓటింగ్ ప్రక్రియ కొనసాగింది. మధ్యాహ్నం ఎండను సైతం లెక్క చేయకుండా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొనేందుకు ఆసక్తి కనపరిచారు. సాయంత్రానికి మళ్లీ ఊపందుకుంది. యువ ఓటర్లు అయితే క్యూలైన్లలో ఉత్సాహం వెళ్లి ఓటు హక్కును వినియోగించుకోవడం కనిపించింది. కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలించారు. నగర నియోజకవర్గ పరిధిలో 2 లక్షల, 39 వేల 497 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొనేందుకు ప్రభుత్వం 248 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు సిద్ధం చేసింది. సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం భారీ పోలీసు బద్రత నడుమ ఈవిఎం మిషన్లను నెల్లూరు కనుపర్తిపాడులోని ప్రియదర్శిని ఇంజినీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములకు తరలించనున్నారు.

పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల నిరీక్షణ

పోలింగ్ కేంద్రంలో వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్

ప్రజాశక్తి -గుడ్లూరు :మండలంలో గుడ్లూరు ,అడవి రాజుపాలెం ,చిన్న లాటరీ తదితర పోలింగ్ కేంద్రాల్లో ఈవిఎంలు పదేపదే మొరా యించటం వల్ల పోలింగ్ జాప్యమైంది. గుడ్లూరులో ఉన్న ఐదు పోలింగ్ కేంద్రాల్లో సుమారు 600 మంది ఓటర్లు క్యూ లో ఉండి పోవాల్సి వచ్చింది. గేట్లు వేయడంతో పలువురు ఓటర్లు వెని తిరిగి వెళ్లిపోయారు. చిన్న లాటరీ పి పోలింగ్ కేంద్రంలో విఫరీతమైన జాప్యం జరగడంతో వెయ్యి మందికి పైగా ఓటర్లు క్యూలోనే నిరీక్షిస్తున్నారు. పోలింగ్ ఇంత జాప్యం ఎప్పుడు జరగలేదని ఓటర్సు ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి తోడు పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్తు దీపాలు వెలగకపోవడంతో అంధకారంలోనే ఓటర్స్ అవస్థలు పడుతున్నారు. సాయంత్రం ఏడు గంటల సమయానికి 79 శాతం పోలింగ్ అయినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. అడవి రాజుపాలెంలో స్థానిక ఏజెంట్లు కొందరు వచ్చిన ఓటర్స్ బదులు తామే ఓటు వేసేందుకు పూనుకోవడంతో ఘర్షణ చెలరేగింది. పోలీసులు వెంటనే జోక్యం చేసుకొని ఏజెంట్లుని అదుపులో పెట్టడంతో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.

మొరాయించిన ఈవిఎంలు

లింగసముద్రం :పంచాయతీలోని లింగసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన 61వ బూతులో ఈవీఎం మురాయించడంతో సుమారు గంటపాటు పోలింగ్ ఆగిపోయింది తిరిగి ఈవీఎంను తీసుకువచ్చి పోలింగ్ ను ప్రారంభించారు. అదేవిధంగా పంచాయతీలోని వాకమళ్లవారిపాలెం ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన 64వ బూతులో ఈవీఎం సాయంత్రం 6:30 సమయంలో పోలింగ్ జరుగుతుండగా మొరాయించింది దీంతో చాలామంది ఓటర్లు ఉండి ఓటు వేసేందుకు ఉన్నారు. ఎన్నికల అధికారి శ్రీ చరణ్ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామాల్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ చర్యలు తీసుకున్నారు. సమ యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు గొడవలు జరగకుండా పోలీసులు బందోబస్తు పర్యవేక్షించారు. లిపోలింగ్ పరిశీలించిన బుర్రాలి కందుకూరు నియోజకవర్గం వైసిపి అభ్యర్థి బుర్ర మధుసూదన్ యాదవ్ సాయంత్రం ఐదు గంటలకు మండలంలోని పలు గ్రామాల్లో పోలింగ్ సరళని పరిశీలించారు

ఉత్సాహంగా పాల్గొన్న ఓటర్లు

సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసేందుకు నూతనంగా ఓటు వచ్చిన వారు ఉత్సాహంగా ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలకు రావడం. వీరికి తొలిసారి ఓటు హక్కు రావడంతో ఎన్నికల్లో ఓటు వేసేందుకు ఇతర ప్రాంతాల నుంచి ఎంతో ఉత్సాహంగా రావడం జరిగింది.చుకున్నారు ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్సీ తుమాటి మాధవరావు ఓటు హక్కు వినియోగించుకున్నారు వలేటివారి పాలెం చుండి తదితరు గ్రామాల్లో జరుగుతున్న పోలింగ్ సరళిని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్ర మధుసూదన్ యాదవ్ పరిశీలించారు.

లింగసముద్రంలో బారులు తీరిన ఓటర్లు

కమాండ్ కంట్రోల్ నుంచి పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షిస్తున్న ఎస్‌పి

ఓటు వేసేందుకు లింగసముద్రంలో బారులు తీరిన ఓటర్లు

ఓటరు చైతన్యం..

ఓటరు
చైతన్యం వెల్లివిరిసింది..
సోమారం జరిగిన సార్వత్రిక ఎన్నికల
పోలింగ్ జిల్లాలో ప్రశాంతంగా జరిగింది.
పలు చోట్ల ఈవిఎంలు మొరాయించాయి. దీంతో
ఓటర్లు పోలింగ్ కేంద్రాలలో నిరీక్షించాల్సి వచ్చింది..
కొన్ని చోట్లు వృద్ధులు ఓటేసేందుకు రాగా వారికి
యువకులు సహకారం అందించారు.
మండుటెండను సైతం లెక్కచేయకుండా ఓటర్లు
ఓటు హక్కు వినియోగించుకున్నారు.



లింగసముద్రంలో వృద్ధురాలను పోలింగ్ కేంద్రానికి తీసుకెళ్తున్న యువకులు

ఉలవపాడు మండలం, కృష్ణాపురంలో ఇరు గ్రూపుల మధ్య తోపులాట జరిగింది.
వారికి సర్దిచెబుతున్న పోలీసులు

ఓటు హక్కు వినియోగం కోసం వృద్ధుని పోలింగ్ కేంద్రానికి తీసుకెళ్తున్న దృశ్యం